

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


నంద్యాలలో ఘనంగా 'డా॥ శివాస్ డెంటోకేర్' ప్రారంభం.




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 269 పేజీలు - 08 వెల - 05/- శుక్రవారం 25-09-2026


# అభివృద్ధి ఒక మానవ హక్కు..

● అభివృద్ధి హక్కుపై ఐరాసలో భారత్ కీలక ప్రకటన ● సమ్మిళిత అభివృద్ధి, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి ● అభివృద్ధి హక్కుపై కొత్త ఒప్పందానికి భారత్ పూర్తి మద్దతు ● ప్రపంచ పురోగతిలో అసమానతలు ఉన్నాయని అంగీకరించిన ఐక్యరాజ్యసమితి



మిగతాది 2లో

# ఎఫ్-35 భద్రతపై ప్రశ్నలు

● అమెరికాకు చెందిన ఎఫ్-35 యుద్ధవిమాన భాగాలను స్వాధీనం చేసుకున్న చైనా ● ఆస్ట్రేలియా నుంచి అమెరికాకు వెళుతుండగా హాంకాంగ్‌కు మళ్లిన షిప్‌మెంట్ ● స్టెల్త్ టెక్నాలజీ ఉన్న కాక్‌పిట్, వెపన్స్-బే డోర్ చైనా చేతికి చిక్కిన వైనం ● ఘటనపై దర్యాప్తు చేస్తున్నామన్న అమెరికా, ఆస్ట్రేలియా ● ఈ విషయం తమకు తెలియదని ప్రకటించిన చైనా విదేశాంగ శాఖ

అమెరికా రక్షణ రంగాన్ని, ప్రపంచ భద్రతా వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసే ఘటన ఒకటి




2లో

# ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

## రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలి

● రాష్ట్రంలో రేపు కూడా వర్షాలు కొనసాగుతాయని అంచనాల నడుమ సీఎం చంద్రబాబు సమీక్ష ● భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలన్నీ నింపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ● గోదావరి, కృష్ణా బేసిన్లలో పలుచోట్ల వరద హెచ్చరికలు జారీ చేసే అవకాశం ● ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచన ● వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, క్రీడలు, విద్యుత్ సరఫరాపైనా కీలక ఆదేశాలు జారీ





రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో కూడా పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రం నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష జరిపి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా నదులు, వాగులకు వస్తున్న వరద ప్రవాహాలను సమర్థంగా వినియోగించుకుని రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, నీటి వనరులను నింపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సాధారణ జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భూగర్భజలాలు కొంతమేర పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రకాశం బ్యారేజీతో పాటు మున్నేరు పరీవాహక ప్రాంతం నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. ఈ నీటిని ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో నిల్వ చేయాలని, అవసరమైతే మోటార్లు ఉపయోగించి లిఫ్ట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

గోదావరి ప్రవాహాలతో ఏలేరు రిజర్వాయర్‌లో 24 టీఎంసీల నీటిని నింపాలని, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు నీటిని తరలించాలని దిశానిర్దేశం చేశారు. విశాఖ, అనకాపల్లి, శ్రీకాకుళం, మన్యం, కోనసీమ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ సహా 16 జిల్లాల్లో వర్ష ప్రభావం అధికంగా ఉందని అధికారులు తెలిపారు. మిగతాది 2లో

# 22ఏ భూముల రిజిస్ట్రేషన్లకు గ్రీన్‌సిగ్నల్



## జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ఉన్న ప్లాట్లు, భవనాలకు వర్తింపు

- 22ఏ జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఆదేశాలు
- వేలాది మంది ఆస్తి యజమానులకు దక్కనున్న భారీ ఊరట
- అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. సాంకేతిక కారణాలు లేదా రెవెన్యూ వర్గీకరణల వల్ల 22ఏ జాబితాలో చేరినప్పటికీ, చట్టబద్ధమైన ప్రణాళికా సంస్థల నుంచి అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు మిగతాది 2లో

# సీఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు!

## మోదీ, అమిత్ షాలు 'ఓట్ల దొంగతనం' చేస్తున్నారని సంచలన ఆరోపణ

- ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రెస్ మీట్
- సీఈసీ వెంటనే రాజీనామా చేసి, అప్రూవర్‌గా మారాలని డిమాండ్
- ఈసీలో అంతర్గత విభేదాల వార్తల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ



2

విరుచుకుపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఒక "దేశద్రోహి" అని, ఆయన దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ప్రమేయంతో దేశంలో 'ఓట్ల దొంగతనం' (జశీవ ఎష్ట్రశీతీఱ) జరుగుతోందని

# కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

● దానం నాగేందర్ అనర్హతను సమర్థించిన సుప్రీంకోర్టు ● ఇది రాహుల్, రేవంత్‌కు తగిలిన చెంపపెట్టు అన్న కేటీఆర్ ● ఫిరాయింపుల ద్వారా ప్రజా తీర్పును దొంగిలించాలని చూశారని విమర్శ ● రాజ్యాంగాన్ని కాపాడాలనే కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బయటపడిందన్న హరీశ్ రావు ● పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని రాహుల్‌కు సవాల్




2

# సీఈసీకి 48 గంటల గడువు

- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్



కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య విభేదాల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎస్ఐఆర్ సహా ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రచురించింది. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాల విమర్శలు మరింత పెరిగాయి. ఇప్పటికే కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు జ్ఞానేశ్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కూడా రంగంలోకి దిగింది. జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లో రాజీనామా చేయాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా రాజీనామా చేయకపోతే ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా మిగతాది 2లో

# అమెరికా--చైనా సంస్కృతుల మేళవింపు

- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు వైట్‌హౌస్‌లో ట్రంప్ దంపతుల ఘనమైన విందు
- అమెరికన్, చైనీస్ వంటకాల మేళవింపుతో ఆకట్టుకోనున్న మెనూ
- విందు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ప్రథమ మహిళ మెలనియా ట్రంప్
- చైనా సంస్కృతికి ప్రతీకగా ఎరుపు రంగుతో వైట్‌హౌస్ అలంకరణ
- నిక్సన్ కాలం నాటి చారిత్రక 'టోస్ట్ టు పీస్' సంప్రదాయాన్ని కొనసాగించనున్న ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలనియా ట్రంప్.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఆయన అర్ధాంగి మేడమ్ పెంగ్ లియువాన్‌లకు వైట్‌హౌస్‌లో (భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం) ఘనంగా విందు ఇవ్వనున్నారు. మిగతాది 2లో

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి: జగన్

- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధం కావాలన్న జగన్
- ఎన్నికలపై పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు.




2

## నంద్యాలలో ఘనంగా 'శిల్పా మహిళా సహకార బ్యాంక్' ప్రారంభం!.. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి...


పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్ లో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నూతన కార్యాలయం గురువారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మరియు బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి నూతన కార్యలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మనేజర్ హరిలీల, సిబ్బంది, మాజీ మహిళా మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, ఖాతాదారులు, మహిళలు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... గత 16 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా, గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా మహిళల ఆర్థిక సాధికారత కోసం ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొంటూ ఈ సహకార బ్యాంక్ అంచెలంచెలుగా ఎదుగుతోందని పేర్కొన్నారు. మహిళలు ఈ బ్యాంక్ ద్వారా అందుతున్న ఆర్థిక సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నూనెపల్లె మార్కెట్ యార్డు స్థలం లీజుపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ఆగ్రహం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. టీడీపీ కార్యాలయం కోసం మార్కెట్ యార్డ్ స్థలం ఎకరాకు నెలకు కేవలం రూ.85 నామమాత్రపు ధరకు ఏకంగా 99 సంవత్సరాలు లీజుకు కేటాయించడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రజలకు మంచి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలాన్ని అప్పనంగా లీజుకు తీసుకోవడం అధికార దుర్వినియోగం కాదా అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి సూటిగా ప్రశ్నించారు.

కోట్లాది రూపాయల విలువైన రైతులకు సంబంధించిన మార్కెట్ యార్డు స్థలాన్ని టీడీపీ కార్యాలయం కోసం ఎకరాకు నెలకు కేవలం రూ.85 నామమాత్రపు ధరకు ఏకంగా 99 సంవత్సరాలు లీజుకు కేటాయించడం దారుణమని ఆయన మండిపడ్డారు. గతంలో 33 సంవత్సరాలుగా ఉన్న లీజు నిబంధనను మార్చి, కూటమి పెద్దలు ఏకంగా కేబినెట్లో 99 సంవత్సరాలకు లీజుకు ఆమోదం తెలపడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతుల ఆస్తులను పార్టీ కార్యాలయాలకు కట్టబెట్టడంలో కూటమి నేతల నిజాయితీ ఇదేనా అని ఆయన మీడియా ముఖంగా నిలదీశారు.

## వైస్సార్సీపీ నాయకుని మృతి

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, సెప్టెంబర్ 24,పల్లెవెలుగు అవుకు గ్రామం కోటవీధి కి చెందిన ఉయ్యాలవాడ సుధాకర్ (వయసు 38 సంవత్సరాలు ) మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ వాయినందన్ గౌడ్ లు వీరి వెంట కునుకుంట్ల రామన్న,నీరుకట్టు కిట్టు,బాలరాజు,తోళ్లమడుగు సుబ్బారాయుడు,కునుకుంట్ల హరి,రామచంద్రుడు,బోయ ఎర్రన్న,రాజశేఖర్,శశికుమార్,రామవరం మాజీ సర్పంచ్ మనోహర్,కునుకుంట్ల రాముడు,బోయ కాంబగిరి రాముడు,శివ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## దొర్నిపాడు మండలప్రత్యేక అధికారిగడాక్టర్ గోవింద నాయక్ బాధ్యతలు

దొర్నిపాడు సెప్టెంబర్ 24 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగ డాక్టర్ గోవింద నాయక్ గురువారం బాధ్యతలుస్వీకర రించినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం అన్ని మండలాలకు ప్రత్యేకఅధికారులనునియమించారు,అందులోభాగంగానేపశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోవింద నాయక్ ను దొర్నిపాడు మండలానికి ప్రత్యేక అధికారిగా కేటాయించారుఅని ఆమె తెలిపారు,ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు.



ఎంపీడీవో సావిత్రి, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## నంద్యాలలో ఘనంగా 'డా॥ శివాస్ డెంటోకేర్' ప్రారంభం.

**-ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో డాక్టర్ శివలక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక దంత వైద్యశాల డా॥ శివాస్ డెంటోకేర్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కత్తిరించి క్లినిక్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నేటి జీవనశైలిలో దంత సంరక్షణ ఎంతో కీలకమని, ప్రజలందరూ నోటి ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో నంద్యాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన దంత వైద్య సేవలు అందించేందుకు డా॥ శివాస్ డెంటోకేర్ కృషి చేయాలని తెలిపారు . క్లినిక్ నిర్వాహకురాలు డాక్టర్ శివలక్ష్మిని అభినందిస్తూ, వారి వైద్య సేవలు మరింత విస్తరించాలని కోరారు.



అనంతరం డాక్టర్ శివలక్ష్మి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం ద్వారా అన్ని రకాల దంత సమస్యలకు మెరుగైన చికిత్స అందిస్తామని తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి, ఇతర ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నరేంద్ర కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, సంజీవ కుమార్ రెడ్డి, షాకీర్, నంద్యాల టిడిపి ఆఫీస్ సెక్రటరీ రాజేష్ (బుజ్జి) మరియు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖ వైద్యులు, స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపూ! మా గోడు వినరూ!

### రోడ్డు ఎక్కిన వీఆర్ఏలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 25: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు రోడ్డు ఎక్కారు. మండలంలో వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలోని 57 మంది వీఆర్ఏలు రోడ్డు ఎక్కారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. పాదయాత్రగా బయలుదేరిన వీఆర్ఏలు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. బాపూ! మా గోడు మీరైనా కాస్త పట్టించుకోండి! అంటూ వినతి పత్రాన్ని సమర్పించారు. పదోన్నతులు పేస్కేలు, జీతాల పెంపు విషయంలో ప్రభుత్వం కళ్లు తెరిపించాలని గాంధీజీని వేడుకున్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న పోరాటానికి వాల్మీకి సంఘం మద్దతు ప్రకటించింది. వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండన్న వీఆర్ఏల శిబిరానికి చేరుకొని వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తమ న్యాయమైన కోర్కెల కోసం సమ్మె చేస్తున్న వీఆర్ఏల సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లుగా ప్రకటించారు. వీఆర్ఏలు గత తొమ్మిది రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విచారించదగ్గ విషయమని వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండన్న పేర్కొన్నారు.

## నంద్యాలలో వైఎస్సార్సీపీకి భారీ షాక్ -

### టీడీపీలో చేరిన అయ్యలూరు మాజీ సర్పంచ్ ఎల్లయ్య తోసహా 500 మంది ముఖ్య నాయకులు.

**పసుపు కండువాలు కప్పి టీడీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అయ్యలూరు గ్రామానికి చెందిన టీడీపీ మహిళా నాయకురాలు బైరెడ్డి శంకరమ్మ ఆధ్వర్యంలో గురువారం నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ చేరికల కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో అయ్యలూరు గ్రామ వైఎస్సార్సీపీ మాజీ సర్పంచ్ తొట్టి ఎల్లయ్యతో పాటు ముఖ్య నాయకులు నారాయణ, నాగేశ్వరరావు, లింగమయ్య, ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు, దాదాపు 500 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా టీడీపీలో



ప్రజానుకూల విధానాలు, సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో పూర్తి విశ్వాసం నెలకొందని తెలిపారు . పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బైరెడ్డి శంకరమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో అయ్యలూరు గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, బుడ్డా శ్రీనివాస్ రెడ్డి, గంగవరం సంజీవ కుమార్ రెడ్డి, మౌలీశ్వర్ రెడ్డి, ఓబులేసు మరియు అయ్యలూరు గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానందిలో న్యాయమూర్తుల పూజలు

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జిల్లా 3 వ అదనపు జడ్జి డి.అమ్మన్న రాజు,3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. మోహన లక్ష్మి పూజలు నిర్వహించారు. గురువారం వీరికి ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేషా వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.





# శ్రీ అన్న (చిరుధాన్యాల) సాగుతో రైతులకు లాభదాయకమైన ఆదాయం.



● చిరుధాన్యాలు ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వ ప్రోత్సాహం. ● జిల్లాలో చిరుధాన్యాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆరోగ్యకరమైన ఆహారంలో చిరుధాన్యాలకు ప్రత్యేక స్థానం ఉందని, చిరుధాన్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ చిరుధాన్యాల మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వారు తయారీ విధానాన్ని, చిరుధాన్యాల వల్ల లాభాలను ప్రత్యక్షంగా రైతులను ఉత్పత్తిదారులను అడిగి తెలుసుకున్నారు.

గురువారం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ మిషన్ లో భాగంగా పి జి ఆర్ ఎస్ హాల్ నందు నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి చిరుధాన్యాల మేళా, శ్రీ అన్న సామర్థ్య పెంపు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....చిరుధాన్యాలు పోషక విలువలు కలిగిన సంప్రదాయ ఆహార పంటలని, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రజలు ఆరోగ్యం, పోషకాహారంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్న నేపథ్యంలో చిరుధాన్యాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

చిరుధాన్యాలకు శ్రీ అన్నగా ప్రత్యేక గుర్తింపు

శ్రీ అనేది సిరి సంపదలు, శ్రేయస్సు, ఆరోగ్యానికి ప్రతీకగా భావిస్తామని, పోషకాలు సమృద్ధిగా ఉండే చిరుధాన్యాలను అందుకే శ్రీ అన్నగా పిలుస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించవచ్చన్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సుమారు 70 వేల హెక్టార్లలో వరి, మరో 70 వేల హెక్టార్లలో జొన్న, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. పంటల వైవిధ్యాన్ని పెంచుతూ వరి సాగు విస్తీర్ణాన్ని క్రమంగా తగ్గించి, దాని స్థానంలో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, కంది, మినుము, పెసరతో పాటు నూనెగింజల సాగును ప్రోత్సహించాలని అన్నారు. దేశీయంగా నూనెగింజల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో తొలిసారిగా ఆయిల్ పామ్ సాగుతో పాటు వేరుశనగ, నువ్వుల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

పోషకాహార లోపం నివారణకు చిరుధాన్యాలు

జిల్లాలో చిన్నారులు, గర్భిణీలలో పోషకాహార లోపం, వంటి సమస్యలను తగ్గించేందుకు గత రెండేళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం చిన్నారులు, గర్భిణీలలో రక్తహీనతను తగ్గించడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందనారు.

ప్రాసెసింగ్, బ్రాండింగ్‌తో మెరుగైన మార్కెట్

చిరుధాన్యాలతో తయారు చేసే ఉత్పత్తులకు నాణ్యతతో పాటు ఆకర్షణీయమైన ప్యాకింగ్, బ్రాండింగ్, ప్రాసెసింగ్ కల్పించడం ద్వారా మార్కెట్ విలువను పెంచుకోవచ్చని తెలిపారు. స్థానిక మార్కెట్లతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు "శ్రీ అన్న" ఉత్పత్తులను తీసుకెళ్లేందుకు అవసరమైన అనుమతులు, జిల్లా యంత్రాంగం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా రైతులు, మహిళలకు చిరుధాన్యాల సాగు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

భూసారం పెంపు, భూమిలో తేమను కాపాడటం,



ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించడం కోసం రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, జీవ ఎరువులు, జీవామృతం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. జిల్లాలో సుమారు 50 వేల మంది రైతులు 50 వేల ఎకరాల్లో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పి.ఎం.డి.ఎస్) పద్ధతిని విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలు పాటిస్తూ, పంటల వైవిధ్యాన్ని పెంచి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. శ్రీ అన్న సాగు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు మెరుగైన ఆదాయ అవకాశాలను పొందేలా జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు 35 శాతం సబ్సిడీ**

కేంద్ర ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహక పథకం కింద చిరుధాన్యాలు, ఇతర ఆహార ఉత్పత్తుల శుద్ధి యూనిట్ల ఏర్పాటుకు 35 శాతం సబ్సిడీ సదుపాయం ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

మూడు నెలల్లో 48 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

గత మూడు నెలల కాలంలో జిల్లా యంత్రాంగం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎం), బ్యాంకర్ల సమన్వయంతో జిల్లాలో 48 ఆహార శుద్ధి యూనిట్లు ప్రారంభమైనట్లు తెలిపారు.

ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త

చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందడంతో పాటు, ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి యువత, మహిళలు, కుటుంబాలు ఎదగాలని అధికారులు సూచించారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" అనే ఆలోచనను ప్రోత్సహించడం ద్వారా కుటుంబ ఆదాయం పెరగడంతో పాటు స్థానికంగా మరిన్ని ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. చిరుధాన్యాల వినియోగాన్ని పెంచడంతో పాటు వాటి ఆధారంగా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ రంగాల్లో రైతులు, మహిళలు, యువత మరింతగా ముందుకు రావాలని తెలిపారు. చిరుధాన్యాలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. జొన్న, కొర్రలు, అరికలు, ఊదలు, సజ్జలు, రాగులు వంటి చిరుధాన్యాలు వివిధ రకాల పోషక విలువలను కలిగి ఉంటాయన్నారు. ఆర్ ఏ ఆర్ ఎస్ 1930 సంవత్సరం నుంచి జొన్నపై పరిశోధనలు కొనసాగుతున్నాయని, రైతుల అవసరాలకు అనుగుణంగా అధిక దిగుబడి, తెగుళ్లను తట్టుకునే, స్వల్పకాలిక మరియు పోషక విలువలు కలిగిన వివిధ రకాల చిరుధాన్య విత్తనాలను అభివృద్ధి చేసి విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులకు మరింత మెరుగైన ఆదాయం అందాలంటే గ్రామస్థాయిలోనే విలువ ఆధారిత కేంద్రాలను ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. రైతులు స్వయంగా లేదా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా సంఘాలు, స్థానిక పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఫ్రంట్‌లైన్ డెమోన్‌స్ట్రేషన్లు, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. చిరుధాన్యాల సాగు, విత్తన ఎంపిక, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వంటి అంశాల్లో రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్ అసోసియేట్ డైరెక్టర్ జయలక్ష్మి, నంద్యాల డిడిఎ ఆర్.గంగాధర్ రావు, మెప్మా పిడి వెంకటదాసు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఎం వై.శ్రీనివాసులు, నాబార్డు డిడిఎం కార్తీక్, ఎల్డిఎం అయ్యపురెడ్డి, ఏపిఎఫ్పిఎస్ జోనల్ మేనేజర్ రవికిరణ్, రైతులు , స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూపాడు బంగ్లాలో సెప్టెంబర్ 25న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

-"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజలకు జిల్లా పరిపాలనను మరింత చేరువ చేయడంతో పాటు, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీన జూపాడు బంగ్లా మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల నుంచి వినతులు, అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించనున్నారు.

ప్రజలకు సంబంధించిన సంక్షేమం, అభివృద్ధి, రెవెన్యూ, పౌర సేవలు తదితర అంశాలపై వచ్చే వినతులను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించి, వాటిపై నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టేలా పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చేలా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, జూపాడు బంగ్లా మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించడంతో పాటు, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారు. జూపాడు బంగ్లా మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి చర్యలు పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

## కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిసెంబర్ 1,2,3 తేదీలలో "చలో ఢిల్లీ" జయప్రదం చేయండి-సిఐటియు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్రంలోని బిజెపి




ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో కార్మికులను చేసేటువంటి విధానాలను తీసుకువస్తూ కార్మికులకు నష్టం కలిగించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అని వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా కార్మికులకు కనీస వేత నం 42వేలు, స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేశవ్యాప్తంగా డిసెంబర్ ఒకటి రెండు మూడు తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం మెడల ను వంచి కార్మికుల సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు కార్మికులంతా ఐక్యమై ఢిల్లీకి కదలి రావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. స్థానిక నరసింహయ్య భవన్లో సిఐటియు నంద్యాల జిల్లా వర్షాపు నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ కు సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా నాయకులు ఎల్లయ్య, కే మహమ్మద్ గౌస్ బాల వెంకట్, పి వెంకట్ లింగం, తిరుపతయ్య,నిర్మలమ్మ రామ్ నా య్ ు క్ , ం ఐ ది ం రామాంజనేయులు వీరతోపాటు జిల్లాలోని 29 మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు కావస్తుందని పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికులు బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు సివిల్ కోడ్ లుగా మార్పు చేసి కార్మికులను నయా బానిసలుగా చేసి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేయడం జరిగిందని కార్మికులకు యాజమాన్యం ఇవ్వాల్సిన హక్కులను అడిగేందుకు అవకాశం లేకుండా చేసిందని, అడిగితే ఉద్యోగాల నుంచి తొలగించే విధంగా యాజమాన్లకు అనుకూలంగా ఈ చట్టాలు ఉన్నాయని,వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంవత్సరంలో కార్మికుల వేతన సవరణల కోసం కమిటీ ఏర్పాటు చేసి కనీస వేతనం 26,000గా గుర్తించి 12 సంవత్సరాలు కావస్తుందని అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా నేడు కుటుంబంలోని కనీసం 6 మంది సభ్యులు కడుపునిండా తినాలంటే ఆహ్లాదకరమైన జీవితాన్ని జీవించాలంటే కచ్చితంగా కనీస వేతనం 42,000 వేల రూపాయలు చేయాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం లో ఉన్న స్కీం లలో పనిచేసే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం చేసేటువంటి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని లేకుంటే కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించడంతోపాటు పని భారాన్ని తగ్గించాలని కోరుతూ డిసెంబర్ 1,2, 3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి లక్షలాదిమంది కార్మికులంతా పార్లమెంటు ను ముట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు. అప్పటికి కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే మూడు రోజులపాటు ఢిల్లీ నలుమూలల కార్మిక వర్గం అంతా చుట్టుముట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేంతవరకు పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తుందని అన్నారు . ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మెడల్వంచిన జెన్ జెడ్, జన్నాల్ఫా, రైతాంగ పోరాటాల స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా కదిలెందుకు సిద్ధమయ్యారని, కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం పతనం తప్పదని కార్మిక వర్గం తలుచుకుంటే రాజ్యాలు కూలిపోయిన చరిత్ర అనేక దేశాలలో నిరూపణ అయిందని హెచ్చరించారు.

## మత్తుకు బానిసైతే జీవితం అంధకారం

బనగానపల్లె , సెప్టెంబర్ 24, పల్లెవెలుగు మత్తుకు బానిసైతే జీవితం అంధకారమని శ్రీ జె కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని కేజీఆర్ డిగ్రీ కళాశాలలో శ్రీ శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కరపత్రం ఆవిష్కరణ చేశారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ డ్రగ్స్ ,ధూమపానం, మద్యపానం గంజాయి ,గుట్కా, పాన్ మసాలా తదితర వస్తువులను వాడ వద్దన్నారు. వాడితే మనం డబ్బులు ఇచ్చి వ్యాధులు కొని తెచ్చుకున్న వారమవుతామన్నారు . మత్తు పదార్థాల వల్ల దేశంలోసంవత్సరానికి కోటి మంది చనిపోతున్నారని తెలిపారు. వీటివల్ల కలిగే నష్టాలను ప్రతి ఒక్కరం తెలుసుకొని మన కుటుంబ సభ్యులకే కాకుండా పదిమందికి తెలుపాలన్నారు. ఒకటో తరగతి నుంచి పీజీ వరకు మత్తు పదార్థాలపై పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణుడు, అమీర్ ,నాగమద్దిలేటి, చెన్నప్ప, బీసీ సంఘం నాయకులు శ్రీరాములు, బాలరాజు ,శివరాం రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



## 7వ రోజుకు చేరిన వీఆర్ఏల రిలే దీక్షలు



బనగానపల్లె , సెప్టెంబర్ 24, పల్లెవెలుగు పట్టణంలోనే తాసిల్దార్ కార్యాలయ ఆవరణ వీఆర్ఏల రిలే నిరాహార దీక్షలో 7వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలో వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గౌస్ మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఓలుగా నియమించడంతో పాటు వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఏడు రోజుల నుండి వీఆర్ఏలు నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం ఉపాధ్యక్షులు అధ్యక్షులు తలారి బాలుడు, నాయకులు తలారి సుబ్రహ్మణ్యం, కుమ్మరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ ఖాన్ సేవలు మరువలేనివి

బనగానపల్లె, సెప్టెంబర్ 24, పల్లెవెలుగు  కైప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9



సంవత్సరాలుగా హిందీ ఉపాధ్యాయునిగా పనిచేసిన హుస్సేన్ ఖాన్ సేవలు మరువలేనివి అని ప్రధానోపాధ్యాయులు పి.ఆర్ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండలంలోని కైప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 సంవత్సరాలు నిండి ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీపై జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు హుస్సేన్ ఖాన్ కు సన్మాన సభ నిర్వహించారు. ఉపాధ్యాయుల విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులపై ఖాన్  ప్రత్యేక శ్రద్ధ వహించి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యార్థులకు హిందీ పై మక్కువ పెంచడం జరిగిందని, బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు.ఎంతోమంది విద్యార్థులను బంగారు భవిష్యత్తుకు పునాదులు వేశారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సజ్జాద్ హుస్సేన్, హరినాథ్ గౌడ్, రఘునాథ్, సుబ్రహ్మణ్యం, వీరయ్య ఆచారి, లత, స్వామన్న, సుదర్శన్ విద్యార్థుల ల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు  పాల్గొన్నారు.

## బనగానపల్లె విద్యార్థినికి నీట్ (పీజీ) లో అత్యుత్తమ ర్యాంక్




బనగానపల్లె , సెప్టెంబర్ 24, పల్లెవెలుగు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న  నేట్ల రామమోహనరెడ్డి కుమార్తె  సాయి అనిల నీట్ (పీజీ) లో 720 మార్కులకు గాను 560 మార్కులు పొంది  జాతీయ స్థాయిలో 1537 ర్యాంక్ సాధించింది .సాయి అనిల ఎంబిబిఎస్  కర్నూలు మెడికల్ కాలేజీ లో చదివింది .సాయి అనిల సాధించిన విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాద్యాయులు రామమోహన్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

## వరల్డ్ స్పేస్ వీక్ వేడుకలకు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వానం.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. అయ్యలూరు మెట్ట దగ్గర ఉన్న ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న 'వరల్డ్ స్పేస్ వీక్ – 2026' వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (ఎస్.డి.ఎస్.సి ఎస్.హెచ్ఏఆర్) (శ్రీహరికోట) శాస్త్రవేత్తలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్.డి.ఎస్.సి ఎస్.హెచ్ఏఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి మరియు వారి బృందం మంత్రిగారిని కలిసి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుంచి 10 వరకు ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తారని , ఇందులో భాగంగా ఈ ఏడాది "రాకెట్ రివల్యూషన్" అనే ఇతివృత్తంతో ఎస్.డి.ఎస్.సి ఎస్.హెచ్ఏఆర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 06 నుంచి 08 వరకు నంద్యాల ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు, ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా అక్టోబర్ 07, 2026 ఉదయం 9:30 గంటలకు ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేయవలసిందిగా శాస్త్రవేత్తల బృందం మంత్రి ఫరూక్ ని కోరింది. ఈ ఆహ్వానంపై మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ, అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ ఆదిత్య , ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్ డి డి ప్రోగ్రాంను విజయవంతం చేయండి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 24: నులిపురుగుల నివారణ దినోత్సవం



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి హేమంతా సమీరా విజ్ఞప్తి చేశారు. గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శుక్రవారం జరిగే ఎన్ డి డి ప్రోగ్రాం పై ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరములు వరకు వయసు కలిగిన బాల బాలికలు అందరికీ శుక్రవారం ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం ప్రైవేటు అంగన్వాడి సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల కలిగే అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది కాబట్టి, ప్రజలందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజల ఇంటి స్థలాల కోసం భూమిని గుర్తించండి -ఆర్డీఓ

బనగానపల్లె, సెప్టెంబర్ 24, పల్లె వెలుగు.



పేద ప్రజల ఇంటి స్థలాల కోసం ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించాలని ఆర్డిఓ వై నరేంద్ర నాథ్ రెడ్డి పేర్కొన్నారు .గురువారం పట్టణంలోనే ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో నియోజకవర్గస్థాయి రెవిన్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నరేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు గ్రామ సమీపంలో ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలన్నారు గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమి లేకపోతే ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వనున్నట్లు తెలిపారు వీఆర్వోలు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్వేయర్లు గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గుర్తించాలని తెలిపారు ఇంటి స్థలాలను మహిళల పేరు మీద మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిపారు గతంలో గ్రామ సమీపంలో లేఅవుట్లు వేసి ఇంటి స్థలాలు ఇచ్చిన ప్రాంతాలలో ఇంటి నిర్మాణాలు జరగకపోతే వాటిని గుర్తించాలన్నారు ఇంటి పట్టా ఇచ్చిన మూడు సంవత్సరాల లోపు ఇండ్లు నిర్మించుకొని పట్టాలను రద్దు చేయాలన్నారు గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిలేదని నివేదిక ఇస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రైవేట్ భూమిని కొలుగోలు చేయనున్నట్లు తెలిపారు. రెవిన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు బల్క్ ల్యాండ్ సమస్యలను తహసిల్దార్లు,వీఆర్వోలు గుర్తించి పరిష్కరించాలన్నారు. అన్ హిల్స్ బ్లాకు లో రైతులు సాగు చేసుకునే భూములను, చుక్కల భూములు, 22ఎ భూముల సమస్యలను గుర్తించి నివేదికలు ఇవ్వాలన్నారు. రెవిన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో శ్రీనివాసులు, డివిజనల్ సర్వేయర్ చంద్రశేఖర్, బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల ,సంజామల తహసిల్దార్లు చంద్రశేఖర్, పక్కూర్ అహ్మద్  పవన్ కుమార్ రెడ్డి చంద్రశేఖర్ నియోజకవర్గంలోని  డిప్యూటీ  తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్వేయర్లు లు పాల్గొన్నారు.

# వ్యాధుల నిర్మూలనకు గంబూషియా చేపల విడుదల

నంద్యాల పల్లె వెలుగు సెప్టెంబర్ 24: నంద్యాల





మండల పరిధిలోని పోలూరు పాండురంగాపురం గ్రామాలలో ని చెరువులు కుంటలలో శుక్రవారం గంబుషియా చేపలను విడుదల చేశారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ గంబుషియ చేపలను ప్రధానంగా నీటి వలలో దోమల లార్వాలను నివారించడానికి నియంత్రణ సాధనంగా ఉపయోగిస్తామని పేర్కొన్నారు. ఈ చేపలను దోమచేపలు అని పిలుస్తారని ఇవి చెరువులు బావులు, కుంటలలో నిల్వ ఉన్న లార్వాను తినేసి వాటి వ్యాప్తిని అరికట్టు తాయని అన్నారు. మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వంటి దోమల ద్వారా వచ్చే ప్రమాదకరమైన వ్యాధులను నియంత్రించడానికి ఆరోగ్యశాఖ నీటి వనరులు ఉన్న ప్రాంతాలలో ఈ చేపలను వదలడం జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తిగా పెరిగిన గంబుషియ రోజుకు సుమారుగా 100 నుండి 200 వరకు దోమల లార్వాను తింటుందని ఈ చేపలు విభిన్న వాతావరణ పరిస్థితులను నీటి కాలుష్యాన్ని తట్టుకొని జీవిస్తాయని పేర్కొన్నారు. ఆక్సిజన్ ను పీల్చుకునేందుకు దోమ లార్వా బయటికి వస్తుందని, ఆ సమయంలో గంబుషియా చేప లార్వాను తినేస్తుందని అన్నారు. వ్యాధుల నిర్మూలన ఉపయోగకరమైన గంబుషియా చేపలను కుం టలలో వదిలినందుకు పోలూరు పాండు రంగాపురం ప్రజలు ఆరోగ్య శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ యూనిట్ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త అనిల్ బాబు ,గ్రామ కార్యదర్శిలు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది- యుటిఎఫ్

బనగానపల్లె, సెప్టెంబర్ 24,పల్లె వెలుగు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని యుటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు సత్య ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కొండ పేట ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ,జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు . యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎన్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డు పొందిన ఎన్. సతీష్ కుమార్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన  చల్లా కృష్ణయ్య,  కలింగిరి గోపాల్ లను  ఘనంగా సన్మానించారు సన్మానించారు. ఈ సందర్భంగా కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, మండలంలో యుటిఎఫ్ లో పనిచేసే నాయకులు సతీష్ కుమార్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,  చల్లా కృష్ణయ్య, కలింగిరి గోపాల్ లకు జిల్లాస్థాయి అవార్డులు రావడం యూటీఎఫ్ సంఘానికి గర్వకారణం అన్నారు. ఎం ఈ ఓ  పి స్వరూప మాట్లాడుతూ సతీష్ కుమార్ విధులను అంకితభావంతో, నిరంతర కృషి చేయడం వల్లనే రాష్ట్ర స్థాయి ఉత్తమ




ఉపాధ్యాయ అవార్డు వచ్చిందన్నారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అవార్డులు అవార్డు గ్రహీతలకు మరింత బాధ్యతను పెంచాయని తెలిపారు. రాబోయే రోజులలో కూడా రాష్ట్ర, జిల్లా అవార్డులు పొంది మండలానికి మరింత పేరు ప్రతిష్టలు తేవాలని ఉపాధ్యాయులను కోరారు . ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ సలహాదారు శ్రీ కేఎం నాగరాజు, ఆర్థిక కార్యదర్శి వై. మనోహర్,  అవుకు మండల అధ్యక్ష, కార్యదర్శులు కె. మల్లికార్జున, శంకర నాయక్, ఎం విజయ్ కుమార్, నాయకులు వీర కుమార్ రెడ్డి , మిద్దె వెంకటేశ్వర్లు, పీవీ నరసింహుడు, జక్కుల విజయ, బి లక్ష్మీదేవి, దర్గా, ముంతాజ్ బేగం, హసీనా బేగం, నీలి మహేశ్వరమ్మ, ఎస్ లక్ష్మి నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షం వస్తే చాలు.. హనుమాన్ నగర్ ఎరుకుల కాలనీ విలవిల!

**కాలువలు కిక్కిరిసి.. గుంతలు నిండిపోయి..**
**ప్రజలకు తప్పని అవస్థలు**



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని హనుమాన్ నగర్ ఎరుకుల కాలనీలో వర్షం కురిస్తే ప్రజలకు కష్టాలు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారీ కాలువలు నిండిపోయి మురుగునీరు నిలిచిపోవడంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోతుండటంతో కాలనీ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని చెబుతున్నారు.

చెత్తతో కాలువలు మూసుకుపోయి.. దోమల బెడద

కాలనీలోని మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. వర్షం వచ్చినప్పుడు కాలువలు పొంగిపొర్లే పరిస్థితి నెలకొంటోందని, మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.

పైప్‌లైన్ గుంతలతో మరిన్ని అవస్థలు

పైప్‌లైన్ పనుల కోసం తవ్విన గుంతలను పనులు పూర్తయిన తర్వాత కూడా పూడ్చకుండా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో దోమల బెడద మరింత పెరుగుతోందని చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం?

కాలువల్లో పేరుకుపోయిన చెత్తను సకాలంలో తొలగించడం లేదని, వర్షాలు కురిసినప్పుడు సమస్య మరింత తీవ్రంగా మారుతున్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పారిశుధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

హనుమాన్ నగర్ ఎరుకుల కాలనీలోని కాలువలను వెంటనే శుభ్రం చేసి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పైప్‌లైన్ పనుల కోసం తవ్విన గుంతలను పూడ్చి రోడ్లను పునరుద్ధరించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# బూటకపు ప్రభుత్వాన్ని భూస్థాపితం చేద్దాం: మాజీ ఎమ్మెల్యే

**నంద్యాల మున్సిపాలిటీని కైవసం చేసుకుందాం.**

**వైయస్సార్‌సీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే పిలుపు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్రంలో కొనసాగుతున్న బూటకపు ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో భూస్థాపితం చేసి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నంద్యాల మున్సిపాలిటీని ఘనంగా కైవసం చేసుకుందామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు నుంచి 42వ వార్డు వరకు గల వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డులోనూ ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకోవాలని, వారి సమస్యలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న తప్పుడు హామీలను ఎండగట్టాలని కోరారు. ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి వైయస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేశం సుధకార్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ డా.శశికళారెడ్డి, రాష్ట్ర ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీ బొల్లెద్దుల రవికుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, నంద్యాల అంసెంబ్లీ చేనేత విభాగం అధ్యక్షుడు పద్మశ్రీ సుబ్బరాయుడు హాజరయ్యారు.



ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి తెలుగుదేశం నాయకులను ఉద్దేశించి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తెలుగుదేశం నాయకులు ఒక్క విషయం గుర్తుంచుకోండి.. మిగతా నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే, నంద్యాల వైయస్సార్‌సీపీ కార్యకర్తలు మరో ఎత్తు. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 175 నియోజకవర్గాల నుంచి పోలీసు బలగాలను, మంత్రులను, ఎమ్మెల్యేలను దించినా మన కార్యకర్తలు ఎదురునిలిచారు. ఆనాడు టీడీపీ నాయకుల గుండెల్లో గంటలు కొట్టేలా, గడగడలాడేలా చేశాం" అని గుర్తుచేశారు. గతంలోనే ఎవరికీ భయపడని నంద్యాల కార్యకర్తలు.. నేడు జరిగే ఈ ఎన్నికలకు ఏమాత్రం భయపడరని, మనల్ని భయపెట్టే శక్తి ఎవరికీ లేదని శ్రేణుల్లో అపారమైన ధైర్యాన్ని నింపారు. ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా, ఎన్ని అపనిందలు మోపినా వైయస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళ్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆయన నాయకత్వ స్ఫూర్తితో కార్యకర్తలందరూ రాబోయే ఎన్నికల్లో మరింత ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో...మాజీ కౌన్సిలర్లు జాకీర్, బాషీద్, లక్ష్మీనారాయణ, పున్నాశేషయ్య, వెంకట సుబ్బయ్య గౌడ్, వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎద్దు రవి, రామచంద్రుడు, యూనిస్, కిరణ్, అశోక్ రెడ్డి, ఆర్టీసీ భాస్కర్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, వెంకటరెడ్డి, తిక్కారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చల్లా సత్యం, మాబాష, డా.మనోజ్ కుమార్, వెంగలరెడ్డి, పైలట్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూలీలకు కరువు.. ప్రభుత్వానికి కనికరం లేదా?

**-ఉపాధి హామీ పనిదినాలు 200 రోజులకు పెంచాలి.**

**-వేతనం రూ.700కు పెంచాలి..**

**పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: వ్యవసాయ కార్మిక సంఘం.**

ఆదోని (పల్లె వెలుగు): ఎల్‌నినో ప్రభావంతో సరైన సమయంలో వర్షాలు కురవక ఆదోని మండలంలో పంటలు దెబ్బతిన్నాయని, దీంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న అన్నారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనిదినాలను తక్షణమే 200 రోజులకు పెంచాలని, రోజువారీ వేతనాన్ని రూ. 700కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పాండవగల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆయన పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ సాధారణంగా డిసెంబర్, జనవరి నెలల్లో ఉపాధి హామీ పనులకు కూలీల నుంచి డిమాండ్ పెరుగుతుందని, అయితే ప్రస్తుతం కరువు పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు లేకపోవడంతో ఆగస్టు చివరి వారం నుంచే కూలీలు ఉపాధి హామీ పనులపై ఆధారపడుతున్నారని తెలిపారు. 125 రోజులు పూర్తయ్యే దశలో.. 200 రోజులు




కల్పించాలి ప్రస్తుతం కూలీలకు లభిస్తున్న 125 రోజుల ఉపాధి హామీ పనిదినాలు కొద్ది రోజుల్లోనే పూర్తయ్యే పరిస్థితి ఉందని లింగన్న తెలిపారు. కరువు ప్రభావంతో వ్యవసాయ కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పనిదినాలను తక్షణమే 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.

వేతనం రూ. 700 చేయాలి ఉపాధి హామీ పనులకు ప్రస్తుతం లభిస్తున్న వేతనం కూలీల కుటుంబాల అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్న ఆయన, రోజువారీ వేతనాన్ని రూ. 700కు పెంచాలని కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌక ధరలకు నిత్యావసర సరుకులు ఇవ్వాలి కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీల కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులను చౌక ధరలకు అందించాలని లింగన్న కోరారు. కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే అక్టోబర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవిందు, గ్రామ నాయకులు కృష్ణ, నర్సిరెడ్డి, హుస్సేనీ, తాయన్న, ఉపాధి హామీ మేటీలు హనుమంత్ రెడ్డి, అనంత శివరాములు, పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటింటి చెత్తసేకరణే లక్ష్యం

**- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**- విఫలమైతే సానిటరీ ఇన్‌స్పెక్టర్లదే బాధ్యత**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో వంద శాతం ఇంటింటి చెత్తసేకరణే లక్ష్యంగా పారిశుద్ధ్య విభాగ యంత్రాంగం పనిచేయాలని, అందుకు అనుగుణంగా పిన్ పాయింట్ ప్రోగ్రామ్‌ను పక్కాగా రూపొందించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం ఆయన చల్లా కాంపౌండ్, 5 రహదారుల కూడలి, వడ్డేగిరి, పార్క్ రోడ్డు, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్ని పనులు ఉన్నా తొలి ప్రాధాన్యత ఇంటింటి చెత్తసేకరణకే ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా ఇంటింటి నుంచి చెత్తను సేకరించినప్పుడే నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. వంద శాతం ఇంటింటి చెత్తసేకరణలో విఫలమైతే అందుకు సంబంధిత సానిటరీ ఇన్‌స్పెక్టర్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు.



## పల్లె పండుగ 3.0 కు శ్రీకారం



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, పల్లె వెలుగు మన గ్రామాలను మరింత సుందరంగా, మౌలిక వసతులతో తీర్చిదిద్దేందుకు ప్రతిష్ఠాత్మకమైన 'పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం



చుట్టామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పంచాయతీరాజ్ ఏఈలు, డిప్యూటీ ఈఈ లతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించాను. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 18 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రతిపాదనలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఆమె చేశాను.

## దసరా సంబరం - స్వచ్ఛత అంబరం

## (24.09.2026 నుండి 24.10.2026 వరకు)

దొర్నిపాడు సెప్టెంబర్ 24 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామ



పంచాయతీలలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 24 వరకు దసరా సంబరం స్వచ్ఛత అంబరం కార్యక్రమాన్ని స్వచ్ఛ రథం ద్వారా ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో సావిత్రి తెలిపారు ఈ కార్యక్రమం పై గురువారం మండల ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శులతో సమావేశంనిర్వహించామన్నారు ఈసందర్భంగఆమెమాట్లాడుతూ

చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా, కాలుష్యం లేకుండా ఉంచడంతో పాటు, ప్రజలకు ఉపయోగపడే వస్తువులు అందించే వినూత్న కార్యక్రమంగా రూపొందించార అన్నారు,ఈ స్వచ్ఛ రథంను.ప్రజలందరూ తమ ఇంట్లో వచ్చే పొడి చెత్తను ఒక సంచిలో భద్రపరిచి, కనీసం నెలకు ఒకసారి వచ్చే స్వచ్ఛ రథానికిఇచ్చిలబ్ధి పొందాలని అన్నారు,స్వచ్ఛ రథం ఏ రోజు గ్రామంలోనికి వస్తుందో దండోర ద్వారా తెలియ పరుస్తామన్నారు పంచాయతీ కార్యదర్శి లేదా గ్రీన్ అంబాసిడర్ ను అడిగి కూడా తెలుసుకోవచ్చుఅన్నారు,దసరా సంబరం - స్వచ్ఛత అంబరం

సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 24 వరకుదసరాపండుగసందర్భంగప్రజలందరుజిల్లా కలెక్టర్ సూచన ల మేరకు ఈ దసరా సంబరం స్వచ్ఛత అంబరం అనే స్వచ్ఛ రథం ప్రత్యేక కార్యక్రమం, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,డిప్యూటీఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శు లు,స్వచ్ఛరథంఆపరేటర్లద్వారానిర్వహిస్తున్నామనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# జెండా వాలే సాహెబ్ మహబూబ్

**-ఏ సుభాని ఉర్సు మహోత్సవ కార్యక్రమం కు హాజరు అయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

బనగానపల్లె, సెప్టెంబర్ 24,పల్లె వెలుగు బనగానపల్లె పట్టణం పెట్రోల్ బంక్ కూడలి వద్ద



కల జెండా వాలే సాహెబ్ మహబూబ్ -ఏ సుభాని ఉర్స్ సందర్భంగా పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ హుస్సేనీ సాహెబ్ ఖాద్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్స్ మహోత్సవ కార్యక్రమానికి హాజరు అయి స్వామి వారిని దర్శించుకొని పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకొనే మహబూబ్ - ఏ - సుభానీ ఉర్స్ మహోత్సవం....

ఈ కార్యక్రమం లో మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి,నారాయణ రెడ్డి,వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర్లు ఏదేవుడు గౌడ్ ,రామ్ మోహన్ రెడ్డి , ముక్తార్,గౌండా కలాం,ఇక్బాల్, ఇర్ఫాన్, దాదావలి, బిసి కాలనీ షాషా వలి, మహమ్మద్ హుస్సేన్, మక్బూల్,తదితరులు పాల్గొన్నారు

# గిరి పుత్రులకు ఉచిత వైద్య సేవలు




బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 24: నంద్యాల ఇండస్ గుండె ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నెమళ్ల కుంట లోచెంచుగూడెం లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ శిబిరంలో ఈసీజీ బీపీ షుగర్ గుండెకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జహంగీర్ భాష మాట్లాడుతూ చెంచు కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా వైద్య సేవలకు దూరంగా ఉండే గిరిజన కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులు నిత్యం సమస్యలతో సహవాసం చేస్తుంటారని, చలికాలంలో వారు ఇబ్బందులు పడకుండా దోమతెరలు దుప్పట్లను అందించడం జరిగిందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగార్జున, కామిని ,ఆర్ఎంపి ఇమ్రాన్ భాష ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పక్రుద్దీన్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## మునగ పంట ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బసాపురం గ్రామంలోని రైల్వే ట్రాక్ సమీపాన గుర్తు తెలియని వ్యక్తులు మునగ పంటను నాశనం చేశారని రైతు మద్దీ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటిన్నర ఎకరాల పొలం గుత్తకు తీసుకొని రూ. లక్ష పెట్టుబడి పెట్టి పంట వేశాను అన్నారు. గురువారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు సూమారు. 500 మునగ మొక్కలను తుంచి వేశారని వాపోయారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

## మహానంది మండల స్పెషల్ ఆఫీసర్ గా అబ్దుల్ రెహమాన్





మహానంది, పల్లె వెలుగు మహానంది మండల స్పెషల్ ఆఫీసర్ గా ఎస్.అబ్దుల్ రెహమాన్ బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.గురువారం నంద్యాల జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాకులు అబ్దుల్ రెహమాన్ మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులు శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. అందరి సమిష్టి కృషితో మండల అభివృద్ధికి పాటుపడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఏపీవో మల్లికార్జున, ఏవో శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేడ రంగు తాగి మహిళ ఆత్మహత్య



బనగానపల్లె, సెప్టెంబర్ 24, పల్లెవెలుగు మండలంలోని కాపులపల్లె గ్రామానికి చెందిన నామాల రామలక్ష్మమ్మ ( 54) పేడ రంగు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున కాపులపల్లె గ్రామానికి చెందిన నామాల నాగేశ్వరరావు భార్య నామాల రామలక్ష్మమ్మ కడుపు నొప్పి తట్టుకోలేక పేడరంగు తాగడంతో చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్ష నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు మృతురాలు తల్లి కందనూరు సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మాత, శిశు మరణాలను అరికడదాం

మహానంది, పల్లె వెలుగు మాతా, శిశు మరణాలను అరికట్టేందుకు అవగాహన కలిగి



ఉండాలని జిల్లా నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతా, శిశు మరణాల నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది మాతా శిశు సంరక్షణ పై తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు.గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు, ప్రసవానంతర సేవలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ భగవాన్ దాస్, డాక్టర్ వేణు కార్తికేయ, ఎంపీహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి,పి హెచ్ ఎన్ ఆబినాబి, నరసింహారావు, గిడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతను పాటించండి ఆరోగ్యవంతులుగా ఉండండి

# అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి

బద్వేల్ సెప్టెంబర్ 24: ( పల్లె వెలుగు): శుభ్రతను పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి అన్నారు బద్వేల్ పట్టణంలోని శ్రీకృష్ణదేవ నగర్ లో ఫీవర్ లార్వా సర్వే పై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు శుభ్రత పై అవగాహన కల్పించారు.

నిల్వ ఉన్న నీటిని పడవేయించి శుభ్రతపై వారికి అవగాహన కల్పించడం జరిగింది . దోమల నివారించేందుకు ప్రతి ఇంట్లో స్ప్రెయిన్ చేయించడం జరిగింది . ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ దోమలు నివారించేందుకు దోమతెర శ్రేయస్కరం అన్నారు. దోమలను అరికట్టినప్పుడే మలేరియా చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాల వ్యాధి నివారణ అవుతుందన్నారు. జిల్లాలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందిస్తామన్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు సమృద్ధిగా ఉన్నాయని ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు ఖర్చు చేయవద్దని గాంధీనగర్ వైద్యాధికారి శరత్ చంద్ర, సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. 108, ఁ 104 ద్వారా ప్రజల వద్దకె వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీరామయ్య వెంకటసుబ్బయ్య ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పటిష్ట చర్యలు.

**-మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత.**

**-మత్తుపదార్థాల నిర్మూలనపై ప్రత్యేక నిఘా.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షోరాణ్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. మహిళలు, చిన్నారుల భద్రత, రహదారి భద్రత, మత్తుపదార్థాల నిర్మూలన అనే మూడు కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టి, క్షేత్రస్థాయిలో వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి "త్రిశూల్" కార్యక్రమంపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల రక్షణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో అమలవుతున్న చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ, ఎన్‌హెచ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి నెలా "త్రిశూల్"పై ఉమ్మడి సమీక్షలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మహిళా భద్రత, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి నెలా ప్రత్యేక ఉమ్మడి సమీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ మూడు అంశాలను సమగ్రంగా పర్యవేక్షించేందుకు నిర్వహించే ఉమ్మడి సమీక్షలకు "త్రిశూల్"గా నామకరణం చేసినట్లు తెలిపారు. జిల్లాల నుంచి అందే నివేదికల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తారని వివరించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు క్షేత్రస్థాయి యంత్రాంగం మరింత చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, బ్లాక్‌స్పాట్‌ల వద్ద లైటింగ్, సూచిక బోర్డులు, రహదారి ఇంజినీరింగ్ తదితర చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. వాహనదారుల్లో రోడ్డు భద్రతా పెంచుకోవాలని, ప్రమాదాలకు కారణమయ్యే




నిబంధనలపై అవగాహన పెంచడంతో పాటు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు, విద్య, సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారంపై తక్షణమే స్పందించేలా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, యువతను మత్తుపదార్థాలకు దూరంగా ఉంచేందుకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

బ్లాక్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి – ఎస్పీ సునీల్ షోరాణ్

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, మహిళలు – చిన్నారుల రక్షణ, మత్తుపదార్థాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన ప్రతి బ్లాక్‌స్పాట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అవసరమైన చోట రహదారి ఇంజినీరింగ్ మార్పులు, హెచ్చరిక సూచిక బోర్డులు, లైటింగ్, కెమెరాలు తదితర భద్రతా చర్యలను సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఏడాది ఇప్పటివరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సుమారు 3 శాతం తగ్గినట్లు ఎస్పీ తెలిపారు. ఈ పురోగతిని కొనసాగిస్తూ ప్రమాదాలను మరింత తగ్గించేందుకు శాఖల వారీగా నిర్దేశించిన చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శాంతిరాం ఆసుపత్రి పరిసరాల్లోనూ తగినంత లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. తగిన లైటింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉండకూడదని ఎన్‌హెచ్ అధికారులకు స్పష్టం చేశారు. రవాణా శాఖ నిర్వహించే వాహన తనిఖీల్లో పోలీసు శాఖతో సమన్వయం వాహనాలు, డ్రైవింగ్ ఉల్లంఘనలపై నిఘా పెంచాలని సూచించారు. రోడ్లపై సంచరించే మూగజీవాల కారణంగా ప్రమాదాలు జరగకుండా వాటికి రేడియం కాలర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామాలు, తండాల్లో మహిళా భద్రతపై విస్తృత అవగాహన


హిళల భద్రతకు సంబంధించి పోలీసులు గ్రామాలు, తండాలను సందర్శించి మహిళలు, బాలికలకు అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలు, చట్టపరమైన హక్కులు, ఫిర్యాదు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా, సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలతో పోలీసుల పరస్పర వ్యవహారశైలి ప్రజాభిప్రాయంపై ప్రభావం చూపుతుందని, మహిళా భద్రతపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

మత్తుపదార్థాలపై నిరంతర నిఘా

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాలకు ఆకర్షితులు కాకుండా నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకునేలా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. మత్తుపదార్థాల గుర్తింపు, నియంత్రణకు సంబంధించి ప్రతి పోలీసు స్టేషన్‌కు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంచినట్లు, వాటిని వినియోగిస్తూ ప్రతి ఆదివారం తగిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మత్తుపదార్థాల సేకరణ, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. మత్తుపదార్థాల నియంత్రణ, మహిళా భద్రతకు సంబంధించి ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచి ప్రజాభిప్రాయాన్ని మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా శ్రీహరి గోపాల్

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల పరిషత్ ప్రత్యేక



అధికారిగా శ్రీ హరి గోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ఈ నెల 23వ తేదికి పూర్తి అయినందున 24వ తేదీ నుండి మండల పరిషత్ లకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్లు ఉత్తర్వుల మేరకు ఆళ్లగడ్డ మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ గా హౌసింగ్ పి.డి శ్రీ హరి గోపాల్ ను నియమించారు. ఆయనకు ఎంపిడిఓ నూర్జహాన్, సిబ్బంది పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

# ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24 ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు జాతీయ సేవా పథకం దినోత్సవం ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా సేవాగుణం అలవర్చుకోవచ్చు అని



వ్యక్తి వికాసం ఇతరులకు సేవ చేయాలని దృక్పథం ఏర్పడుతుందని సమాజ సేవ చేయడంలో తృప్తి కలుగుతుందని తెలిపారు కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ఎన్ చెంచు బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీన ఎన్ఎస్ఎస్ డే ని విద్యాసంస్థలలో నిర్వహిస్తారని 1969 సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీన కేంద్ర విద్యా శాఖ మంత్రి డాక్టర్ వీ కే ఆర్ వి రావు 37 విశ్వవిద్యాలయాలలో మొదటిసారి ప్రారంభమైనదని ఇలాంటి కార్యక్రమాల ద్వారా వ్యక్తి బాధ్యత సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని ఎన్ ఎన్ ఎస్ నినాదం నేను కాదు మీరు, నాట్ మీ బట్ యు అనేది ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవలసినదిగా ఆయన తెలిపారు అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ గురించి వివరంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ మస్తాన్, గాయత్రి కాశీ విశ్వనాథ్ ,నరసింహ అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా

## కలిసిన డీపీవో ఆర్. ఫణికుమార్ నాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని మంత్రిగారి



క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో ) ఆర్. ఫణికుమార్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. డీపీవో మంత్రి ఫరూక్ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందుతున్న మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు ప్రజలందరికీ పారదర్శకంగా అందేలా పంచాయతీ యంత్రాంగం నిరంతరం పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సూచించారు.

## మిద్దె నాగార్జున హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, పల్లె వెలుగు ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్



పరిధిలో ఈ నెల 18వ తేదీ రాత్రి ఆళ్లగడ్డ పట్టణం చింతకుంట చెందిన మిద్దె నాగార్జున ను నరికి చంపిన కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వి. రమణ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో ముద్దాయిలను కనపరిచి ఆయన మాట్లాడుతూ ఈ దినము కాశింతల గుడి దగ్గర అరెస్ట్ నేరంలోని ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన మూడు వేట కొడవళ్ళను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే కేసు దర్యాప్తు లో ఉందని ఇంకా కొంత మంది ముద్దాయిలు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. రిమాండ్ నిమిత్తం ముద్దాయిలను కోవెలకుంట్ల కోర్టుకు పంపించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ ఎస్ ఐ రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గ సమస్యలపై మంత్రి నిమ్మలతో ఈడిగ గోవింద్ గౌడ్ భేటీ



హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 22 కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఆలూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నిమ్మల రామానాయుడు వ్యవహరిస్తున్నట్లు ఇటీవలి వార్తా నివేదికలు కూడా పేర్కొన్నాయి.

మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆలూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాగునీటి సమస్యలు, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఈడిగ గోవింద్ గౌడ్ కోరారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు, ఆంధ్రప్రదేశ్ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్, హైకోర్టు న్యాయవాది లక్ష్మీ శైలజ కూడా మంత్రి నిమ్మల రామానాయుడిని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు.

అనంతరం టీడీపీ యువ నాయకులు ఈడిగ రాజేంద్ర గౌడ్ కూడా మంత్రి నిమ్మల రామానాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో ముందుకు సాగాల్సిన అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు.

## ఆలూరు సమస్యలపై రెవెన్యూ మంత్రితో గోవింద్ గౌడ్ చర్చ

మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసిన ఆలూరు టీడీపీ సీనియర్ నేత గోవింద్ గౌడ్

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 24 ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్‌ను ఆలూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలు, భూ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, మౌలిక వసతులపై ఈడిగ గోవింద్ గౌడ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆయా సమస్యల



పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈడిగ గోవింద్ గౌడ్‌ను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.

అనంతరం టీడీపీ యువ నాయకులు ఈడిగ రాజేంద్ర గౌడ్ కూడా మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాజేంద్ర గౌడ్‌ను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించే దిశగా ఈడిగ గోవింద్ గౌడ్, ఈడిగ రాజేంద్ర గౌడ్‌లు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో బెంచీలు ఏర్పాటు చేయండి

**-కార్యాలయ ఆవరణంలో ప్రజలకు టాయిలెట్స్ లేని దుస్థితి**
**-కలెక్టర్ గారైనా మండల ప్రజల సమస్యను తీర్చండి - మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి కోవెల రవికుమార్**

పల్లెవెలుగు బేతంచెర్ల (సెప్టెంబర్ 24): ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో ఉన్న తహసీల్దార్ మరియు నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల ప్రజలకు బెంచీలు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కోవెల రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆయన మాట్లాడుతూ.. బేతంచెర్ల మండల, పట్టణ ప్రజలు తమ పనుల నిమిత్తం తహసీల్దార్, నగర




పంచాయతీ కార్యాలయాలకు వస్తుంటారని, వారికి కూర్చోవడానికి కనీసం బెంచీలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకు టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయలేదని, తద్వారా ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన రాజకీయ నాయకులకు అధికారులు కుర్చీలు వేసి పనులు చేసి పంపుతున్నారని, కానీ ఓటు వేసిన ప్రజలు, రైతులకు కనీస వసతులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పత్రికల్లో పలుమార్లు ఈ సమస్యపై ప్రచురించినా పరిష్కారం కాలేదని అన్నారు.

కాబట్టి జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా జోక్యం చేసుకుని బేతంచెర్ల మండల ప్రజలకు కనీస వసతులు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బేతంచెర్ల అభివృద్ధికి రూ.86.5 కోట్లతో భారీ పనులు.. శంకుస్థాపన చేసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల గారు

బేతంచెర్ల, పల్లె వెలుగుసెప్టెంబర్ 24: బేతంచెర్ల



పట్టణ సమగ్ర అభివృద్ధికి మరో భారీ ముందడుగు పడింది. పట్టణంలో దాదాపు రూ.86.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నిధులతో సి.సి. రోడ్లు, లైటింగ్, డ్రైన్ల నిర్మాణం, అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి వసతులు, కాలువల అభివృద్ధి, నగర పంచాయతీ భవన నిర్మాణం తదితర మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. బేతంచెర్ల పట్టణంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, లైటింగ్ వంటి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. రూ.86.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులతో బేతంచెర్ల పట్టణ రూపురేఖలు మరింత మారనున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## గడివేముల మండలప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన పి.విజయలక్ష్మి.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండల



ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా పి విజయలక్ష్మి గురువారం బాధ్యతలుస్వీకర రించినట్లు ఎంపీడీవో వాసుదేవ గుప్తా ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం అన్ని మండలాలకు గడివేముల మండలానికి ప్రత్యేక అధికారిగా కేటాయించారుఅని అయన తెలిపారు,ఈ మేరకు ఆయన పదవి ఆమె బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో వాసుదేవ గుప్తా , సిబ్బంది అమెకు స్వాగతం పలికారు.

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పరిసరాల పరిశుభ్రత.... స్వర్ణ గ్రామపంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి.

రుద్రవరం. పల్లె వెలుగు : ప్రజల ఆరోగ్యమే



లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మండల స్వర్ణ గ్రామ పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి అరవింద నాయక్ తో కలిసి అప్పనపల్లి, గోనం పల్లి గ్రామాలలోని ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించి పలు వీధులలో జెసిబి తో పరిసరాలను పరిశుభ్రంగా చేయించి పారిశుద్ధ్య కార్మికులతో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అప్పనపల్లి గ్రామంలో త్రాగునీటి సౌకర్యార్థం ఉన్నటువంటి విద్యుత్ మోటారు రిపేరుకు వచ్చిందని తమ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మోటారు రిపేరుకు పంపించడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ మోటారు చుట్టూ గత కొన్ని సంవత్సరాలుగా పేరుకు పోయినటువంటి ముళ్లపొదలను తొలగించడం జరిగిందన్నారు. ప్రజలు అడిగిన వెంటనే స్పందించి పనులను చేయించినందుకు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి ని, పంచాయతీ కార్యదర్శి అరవింద నాయక్ లకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభిమానుల సందడి మధ్య ఘనంగా భూపాల్ చౌదరి జన్మదిన వేడుకలు.









ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొంక మీనాక్షీ నాయుడు తనయుడు భూపాల్ చౌదరి జన్మదిన వేడుకలు ఆదోనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో సందడి నెలకొంది. ఆదోని కోటలోని శ్రీ చంద్రమౌళేశ్వరి దేవాలయం వద్ద పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి భూపాల్ చౌదరి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షల వెల్లువ భూపాల్ చౌదరి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో అభిమానులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం భూపాల్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని కోట ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి ఎన్‌ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఏపీడీపీఎంఎస్ హెల్ప్‌డెస్క్ ప్రారంభం

**- నగరపాలక కార్యాలయంలో ప్రారంభించిన కమిషనర్ చల్లా ఓబులేసు**
**- భవన యజమానులు, దరఖాస్తుదారులు, ఆర్కిటెక్ట్‌లు, ఎల్‌టీపీలకు సేవలు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏపీడీపీఎంఎస్ హెల్ప్‌డెస్క్‌ను గురువారం కమిషనర్ చల్లా ఓబులేసు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ అనుమతులు, డీపీఎంఎస్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవన యజమానులు, దరఖాస్తుదారులు, ఆర్కిటెక్ట్‌లు, ఎల్‌టీపీలు డీపీఎంఎస్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, సంబంధిత పనులు త్వరితగతిన పూర్తయ్యేలా హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిసిపి శబ్నం శాస్త్రీ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.




Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com